ఆంధ్ర పత్రిక మద్రాసు చార్జీలు

		మోటారు ద్వారా
	0-03	—
ఆదివారం నమూనాలకు	0-13	—
ఆదివారపు పత్రిక	2-65	2-75
ఒక్క పత్రిక		
[illegible]	7-75	8-00
[illegible]	15-50	16-00
[illegible]	31-00	32-00

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 88

సోమవారం 29-6-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

ఫిలిప్స్
రేడియోలు, ఎమ్పులు,
ట్యూబ్ లైట్లు, యాంప్లిఫయర్లకు
మోడరన్ ఆర్టు స్టోర్సు,
గవర్నరుపేట, విజయవాడ-2.
(అస్పత్రి రోడ్ - గుంటూరు;
(H.O.) కాన్వెంటు సెం - విజయవాడ-1)

విజయవాడవద్ద మరొక అగ్నిప్రమాదం

తోట్లవల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకభాగం దగ్ధం

ఒకటిరెండు రోజుల్లో శ్రీ సంజీవయ్య రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ జూన్ 28 :

విజయవాడకు సుమారు 35 మైళ్ల దూరంలోఉన్న తోట్లవల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలకు చెందిన రెండు పూరిపాకలు రాత్రి 8-30 నిముషాలకు దగ్ధమైపోయాయి.

వీటిలో ఒకపాక పూర్తిగా భస్మీపటలమైపోగా రెండవది కొంతభాగం తగులబడిపోయింది. ఈ అగ్నిప్రమాదం మూలంగా రు 2200 దాకా నష్టం సంభవించి ఉంటుందని అంచనా వేయబడ్డది.

ఈ పరిమాణం తెలియటంతోనే అగ్నిమాపకదళం స్టేషన్ ఆఫీసర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఆ స్థలానికి పరుగుదీసి మంటలను ఆర్పివేశాము.

అగ్ని ప్రమాదానికి కారణం ఏమైందీ తెలియలేదు.

పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నబియూర్, రెండురోజుల్లో హైదరాబాదును. చియిక్కడికి రాగలదని తెలుస్తున్నది. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తూర్పుప్రాంతం రాత్రి హైదరాబాద్‌నుంచి యిక్కడికి చేరుకున్నారు. ఇక్కడి పరిస్థితిని గురించి జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ పానుమంగానాయుడు విజయవాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ శరణ్యన్‌లతో అయిన చర్చలు జరిపారు

కామరాజ్ మద్రాసు రాక వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 28 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన మదరాసు పర్యటనను వాయిదా వేసుకున్నారు. జులై 2న మద్రాసు వెళ్లాలని ఆయన మొదట్లో సంకల్పించి ఉన్నారు.

నూతన కార్యక్రమం ప్రకారం శ్రీ కామరాజ్ జులై 1న కలకత్తా వెళ్లి, అ మరునటి రోజున ఢిల్లీకి తిరిగివస్తారు.

వచ్చేవారం జరుగవలసిఉన్న పంజాబ్ నాయకత్వ ఎన్నికకృష్ట్యా కాంగ్రెస్ అధ్యక్షుడు తన మదరాసు పర్యటనను వాయిదా వేసుకున్నారు.

105 గంటల 21 నిమిషాల సైక్లింగ్ :

బాంగ్‌కాక్, జూన్ 28 :

భారత సైకిలిస్టు శ్రీ ఎస్. ఎం. నవాబ్ (23) 105 గం. 21 ని. 8 సె. లసేపు విడువకుండా సైకిలు తొక్కి క్రిందికి దిగివస్తుడు బాంగ్‌కాక్ జనులు ఆశ్చర్య సంభ్రమాలతో హర్షధ్వానాలు చేశారు.

చివరి ఘట్టాలలో ఈ సైకిలు పీటును తి ల కించిన డోవాజెర్‌రాణి ఆయనను అందరికన్నా ముందు అభినందించారు.

సైకిలు తొక్కుతున్న సమయంలో శ్రీ నవాబ్ బట్టలు మార్చుకున్నారు. కాఫీ తదితర పానీయాలు త్రాగారు, సిగరెట్టు కాల్చారు. అప్పుడప్పుడు స్నాంజిస్నానాలు కూడా చేశారు.

వికలాంగులైన పిల్లల సంస్థకు నిధులను సేకరించే నిమిత్తం ఈ ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది.

(నాఫిన్)

కొండజాతివారిదాడి: పోలీసు కాల్పులు

పిల్లాంగు, జూన్ 27: నిన్న మిజో కొండల్లో గారో తెగవారున్న ఒక గ్రామంపై మిజోర్ గుంపు ఒకటి ఈటెలు, బల్లెములతో దాడిచేయగా పోలీసులు కాల్పులు జరిపారని, ఈ సంఘర్షణలో ఆరుగురు గారోవడ్డారని, నడిక్కడకు చేరిన లభికార వార్తలు తెల్పాయి.

ఈ మిజోర్లు వేలసంఖ్యల్లో ఉన్నారు. వారు అనేక ఇళ్ళకు నిప్పుపెట్టారు. కొంతమంది గారోలు గాయపరిచారు.

గారోలు అనేక సంవత్సరాల క్రితం ఈ గ్రామానికి వలసవెళ్ళారు. అక్కడివారు తమ స్వంతభూములను సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నారు. గారోలు తమ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారని మిజోర్లు ఆందోళన చేస్తున్నారు. తత్ఫలితంగా వారు గారో గ్రామంపై దాడిచేశారు.

శాసనసభలో అధ్యక్షమండలి

హైదరాబాద్, జూన్ 28 : శ్రీ బి. రామమూర్తి, శ్రీమతి కుమారిదేవి, శ్రీ పి. వి. నిరంజన్, పి. నారాయణరెడ్డి, భాగారెడ్డి అధ్యక్షమండలిగా పుంటారని నిన్న శాసనసభలో ఉపసభాపతి శ్రీ నాయుడేవాయిస్ ప్రకటించారు.

మహాపర్వ సంఘంలో శ్రీ యు తులు ముహమ్మద్ ఇస్మయిల్, శ్రీ ఎస్. జైరాజ్, శ్రీ సోమశిరరెడ్డి, శ్రీమతి అరుట్ల కమలాదేవి సభ్యులుగా ఉన్నారు.

హైదరాబాద్, జూన్ 28 : కేంద్ర మంత్రిగా నియుక్తులైన శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఏప్రిల్ 8 వ తేదీన శాసనసభా సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చినట్లు నిన్న శాసనసభకు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

కొద్దిరోజులు పూర్తి విశ్రాంతి అవసరమని శ్రీ శాస్త్రికి సలహా

ఆరోగ్యస్థితి మెరుగు : వైద్యుల సంతృప్తి

న్యూఢిల్లీ, జూన్ 28 : శుక్రవారం రాత్రి నుంచి అస్వస్థతగా ఉంటున్న ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యిప్పుడు నెమ్మదిగా కోలుకుంటున్నారు.

ఆయన టెంపరేచర్ దాదాపు మామూలు స్థితికి-(నార్మల్‌కు) దిగినట్లు, రాత్రి ఆయన ప్రశాంతంగా నిద్రించినట్లు ఈ ఉదయం తెలియవచ్చింది.

దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి ఆరోగ్యశాఖ మంత్రి డా. సుశీలానయ్యర్, శ్రీ మొరార్జీదేశాయ్ ఇంకా పలువురు కేంద్ర మంత్రులు, ఈ ఉదయం ప్రధానమంత్రి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్యాన్ని గురించి పరామర్శించారు.

ఆర్థికమంత్రి నిన్న శ్రీ శాస్త్రిని దర్శించినప్పుడు "సోమవారంనాడు మూలా ఉండాం" అని ప్రధానమంత్రి అన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమాచారి యీ ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ, కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సభకు ఆయన లండన్ వెళ్లగలరనే యింకా ఆశిస్తున్నాము అన్నారు.

"ప్రధానమంత్రి పరిస్థితి క్రమంగా మెరుగవుతున్నది. రాత్రి ఆయన బాగా నిద్రించారు. టెంపరేచరు తగ్గుముఖంలో ఉంది ఈ ఉదయం ఆయన మరింత ఉల్లాసంగా కనిపిస్తున్నారు.

ఆయన పరిస్థితిలో కనిపించిన అభివృద్ధి వైద్యులకు బాగా తృప్తి కలిగించింది. కాని ఆయన పూర్తి విశ్రాంతి తీసుకుంటూ ఉండాలి, ఎవరినీ చూడరాదనీ వారు గట్టిగా చెబుతున్నారు" అని యీ మధ్యాహ్నం జారీ చేయబడిన ప్రకటన తెలియజేసింది.

కామన్వెల్తు వర్ధమాన దేశాలకు సహాయం

ప్రధానులసభలో ప్రత్యేక చర్చకు అవకాశం

లండన్, జూన్ 28 :

జులై ఎనిమిదవ తేదీన యిచ్చట ప్రారంభం కానున్న 12వ కామన్ వెల్త్ ప్రధానమంత్రుల మహాసభలో కామన్ వెల్త్ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక సింహావలోకనం జరుగగలదని నిన్న ఇచ్చట తెలియవచ్చింది.

ఆధునిక కామన్ వెల్త్ స్థితిగతులపై అందవాలుచేయడం, కామన్ వెల్త్‌లోని వర్ధమాన దేశాలకు సహాయం చేయడం నిమిత్తం కామన్ వెల్త్ పంపదలను సమీకరించే మార్గాలను అన్వేషించడం ఈయేటి మహాసభను ఏర్పాటు చేయడంలో బ్రిటిష్ ప్రధాని పర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ ప్రధానోద్దేశాలని భావిస్తున్నారు.

లేబర్‌పార్టీ అభిప్రాయాలు కూడా న్యూఢిల్లీలో యేనట.

మొత్తంమీద ప్రపంచ పరిస్థితి, అంతర్జాతీయ వ్యవహారాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితి మొదలైనవాటి గురించి చర్చించిన కామన్ వెల్త్ రాజ్యాలమధ్య ఆర్థిక సహకారంపైనే ప్రధానంగా చర్చ జరిగగలదని తెలుస్తున్నప్పటికీ ఈ విషయానికి అధిక ప్రాధాన్యమివ్వనవసరం లేదు.

దక్షిణ రొడీషియా, బ్రిటిష్ గయానా సమస్యల పరిశీలనను చప్పున ముగించివేస్తారని, సైప్రస్ విషయమై ఐక్యరాజ్యసమితి కృషి చేస్తున్నందువల్ల దానిగురించికూడా ప్రత్యేక పరిశీలనలు జరుపబోరని తెలుస్తున్నది.

ప్రపంచ వ్యవహారాలపై రెండురోజులు. ఆర్థిక పరిస్థితిపై రెండురోజులు, కామన్ వెల్త్ ఆర్థిక సహకారం ఒకరోజు చర్చించగలరట. ఈ ఒక్కరోజూ ఏటి మొత్తంపై ముఖ్యమైనదని అధికారులు భావిస్తున్నారు.

ఐరోపా ఆర్థిక సంఘ విస్తరణతో కామన్ వెల్త్ ను పునర్ధర్మీకరించే ఉద్దేశం బ్రిటన్‌కు లేదు. కామన్ వెల్త్ రాజ్యాలమధ్య సంబంధాలను పటుతరం చేయడమే బ్రిటన్ లక్ష్యమై వున్నట్లుకూడా తెలియవచ్చింది.

కాంగ్రెస్ కార్యవర్గం ఈ 25 వ తేదీ సాయంత్రం ఢిల్లీలో సమావేశమైంది. చిత్రంలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును, తదితరులను చూడవచ్చును.

మలేసియాసమస్యపై శాస్త్రి-తుంకు చర్చలు

లండన్‌లో జరిగే ప్రయత్నాలపై వివరణ

న్యూఢిల్లీ, జూన్ 28 :

లండన్‌లో జరుగనున్న కామన్ వెల్త్ ప్రధానుల సమావేశం సందర్భంలో భారతప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, మలేసియా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహమాన్, కామన్ వెల్త్ ప్రధానులను ఇటీవలకుంటూరని ఇక్కడకు విత్యర్థుల ద్వారా అందినవార్తలు తెల్పుతున్నాయి.

ఈ చర్చలలో శ్రీ శాస్త్రి తమవెంట వచ్చే సీనియర్ ప్రభుత్వోద్యోగుల సహాయం స్వీకరిస్తారు.

మలేసియా సమస్యపై భారతదేశం వైఖరి స్పష్టంగా తెలిసిందే. మలేసియా ఏర్పాటును భారతప్రభుత్వం సమర్థిస్తోంది. ఆగ్నేయఆసియాలో చైనీయుల బెడదను అరికట్టేందుకు అసమాన్య అట్టాఉండటం అవసరమనుకూడా భావిస్తోంది.

దీనివల్ల ఇండోనేసియా ప్రభుత్వంతో కొన్నిచిక్కులు ఏర్పడ్డాయని దౌత్యపరిశీలకులు అంటున్నారు.

మలేసియా పరిస్థితిని, ప్రత్యేకించి దాని పరిహరణలో వెలకన్న ఉద్రిక్తతను భారత విదేశీ వ్యవహారాలశాఖ జాగ్రత్తగా గమనిస్తోంది. ఆ ప్రాంతంలో పరిస్థితిపై నివేదికలు పంపవలసిందిగా కౌలాలంపూర్‌లోని భారత హైకమిషనర్‌ను, జకర్తాలోని రాయబారిని కోరటం జరిగింది.

సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ మికోయాన్ జకార్తా పర్యటనను, ఆయన శ్రీ సుకర్నోను బలపరచాలన్న వార్తను న్యూఢిల్లీ జాగ్రత్తగా పరిశీలిస్తోంది. ఈ సందర్భంలో జకార్తానుంచి సవివరమైన ఒక నివేదికకోసం నిరీక్షిస్తోంది.

ఇండోనేసియాతో సత్సంబంధాలు నిల్పుకోవాలని భారతదేశం కోరుతోందనీ, అయితే ఆగ్నేయ ఆసియాలో శాంతిని భంగపరచే ఏ చర్యకు న్యూఢిల్లీ ఆమోదం లభించకపోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు తెల్పారు.

అదుపుల్లా కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో మలేసియా పరిస్థితిపై శ్రీ శాస్త్రి వ్యక్తం చేసే అభిప్రాయాలకు తగు ప్రాధాన్యం లభించవచ్చు. భారతదేశం భద్రత ఆగ్నేయ ఆసియా భవిష్యత్తుపై చాలవరకూ ఆధారపడి ఉంది.

మలేసియా ప్రధానమంత్రి లండన్ వెడుతూ, జులై 6 వ తేదీన న్యూఢిల్లీలో కొద్దిసేపు ఆగుతారు.

ఈలోగా మలేసియా విషయమై భారతదేశం వైఖరిగూర్చి న్యూఢిల్లీ కౌలాలంపూర్‌మధ్య దౌత్యరీత్యా మంతనాలు జరుగుతున్నాయి.

మలేసియా సమస్యను తుంకు అబ్దుల్ రహమాన్ సమితికి తీసుకువెడితే, విదేశీయుల దుర్మార్గమణనుంచి తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడానికి మలేసియాకుగల హక్కును భారతదేశం సమర్థించే అవకాశం బాగా ఉన్నదని భావించబడుతోంది.

1962 లో చైనీయులు దుర్మార్గమణ జరిపినప్పుడు, భారతదేశాన్ని నిర్బంధంగా సమర్థించిన ప్రప్రథమ ఆగ్నేయఆసియా రాజ్యం మలయా.

ఉత్తర కటాంగాలో అధ్యక్షుని హత్య

లియోపాల్డ్‌విల్లే, జూన్ 28 : ఉత్తరకటాంగా అధ్యక్షుడు శ్రీ జాసన్ సెన్‌డ్యే హత్య గావింపబడ్డట్లు కాంగో జాతీయరేడియో నిన్న ఒక ప్రకటనచేసింది. ఈ రేడియో ఏ విధమైన వివరాలు పేర్కొనలేదు.

న్యూఢిల్లీ, జూన్ 27: కొనాట్ ప్లేస్ ప్రస్తుత 1964-65 సంవత్సరానికి కన్నాట్ లిమిటెడ్ న్యూఢిల్లీ ధనకరణ నుండి మొత్తం 25000 రూపాయలు విరాళముగా ఇచ్చారు.

హైదరాబాదులో ఆంధ్ర మహిళాసభ సేవాకలాపాలు

మూడు వైద్యసహాయ కేంద్రాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 28: ఇక్కడ విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళాసభ ఆవరణలో కొత్తగా నిర్మించబడిన నర్సింగ్‌హోమ్, జయంతిసూరమ్మ నూతి కేంద్రము సర్వారాయి చికిత్సా కేంద్రాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్ర మహిళాసభ ధర్మకర్తలలో ఒకరైన శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించిన యీ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరైనారు.

రాష్ట్ర ప్రభుత్వం, మహిళాసభకు సాలుగెకరాల స్థలాన్ని లక్షరూపాయల విరాళాన్ని యిచ్చి ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలు శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ 3సంవత్సరాల క్రిందట 'సభ' నిమిత్తం స్థలము నిరాళము కావాలని కోరినప్పుడు మదరాసులో ఆంధ్ర మహిళాసభ కొనసాగిస్తున్న సేవా కలాపాలు పూర్తిగా విరిగిఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అమెకోర్కెకు తక్షణం అంగీకరించిందని ఆయన తెలియజేశారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కాంక్షిస్తూ కేంద్రమంత్రులు కె. ఎల్ రావు డా. సుశీలానయ్యర్ తదితరప్రముఖులు పంపిన సందేశాలు సభలో చదువబడ్డాయి.

శ్రీమతి దుర్గాబాయ్ మాట్లాడుతూ హైదరాబాద్ మహిళాసభ కార్య కలాపాలను వివరించారు. సభకు విరాళాలిచ్చిన భారత ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీ మతి ధర్మతేజ, -లక్ష రూపాయలు విరాళాలివారు-దారిద్ర్య నిర్మూలనసంస్థ (శ్రీమతి లాస్కీదారా) లండన్-సర్వారాయ ధర్మనిధి, తదితర సంస్థలకు ఆమె కృతజ్ఞత తెలిపారు.

'విద్యామందిర్' భవనానికి ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య, శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధ్యాయులను ప్రోత్సాహంయిచ్చి ఎక్కువ నదుపాయాలు కల్పిస్తుందనే ఆశిస్తున్నానన్నారు.

భారత ప్రభుత్వానికి చెందిన వ్యాపార వ్యవహారాల సలహాదారు మిస్. టి. కె. అబ్రహాం, అమెరికన్ సహాయసంస్థ-కేర్-ఉద్యోగి శ్రీమతి చారిస్ ఎ. గ్రే, అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగి మిస్ రూత్ పెన్నెల్, ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టర్ డా. టి. ఎస్. తాహిర్ ప్రభృతులు ప్రసంగాలు చేశారు.

గాంధీ, నెహ్రూసమాధుల వద్ద ప్రార్థనలు

న్యూఢిల్లీ, జూన్ 27: నేటిసాయంత్రం స్త్రీలు, పిల్లలతోసహా అనేకమంది ప్రజలు రాజఘాట్‌లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. శ్రీ నెహ్రూ మరణించి నిన్నగా నెలరోజులైంది.

ఈ ప్రార్థనలు 45 నిమిషాలసేపు జరిగాయి. వివిధ మతగ్రంథాల పఠనం. 'రాఘవన్' భజనతో ప్రార్థనలు ప్రారంభమైనాయి.

మహాత్మాగాంధీ సమాధివద్ద గుమికూడిన ప్రజలు అవనత శిరస్కులై నిలబడి ప్రార్థనలు సల్పారు. పుష్పాంజలిని సమర్పించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రభృతులు ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ప్రజలు తర్వాత గాంధీ సమాధికి 300 గజాలదూరంలో ఉన్న శాంతివనాన్ను సందర్శించి కీ. శే. శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఉదయం శ్రీ నెహ్రూ నివాసభవనంలో ప్రత్యేక ప్రార్థనలు జరుపబడినాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, కేంద్రమంత్రులు పార్లమెంటు సభ్యులు ప్రభృతులు ఈ ప్రార్థనకు హాజరైనారు.

సాగుచేయని భూమి కౌలుదారుకు వాపసు

కౌలుదారీబిల్లుపై సమష్టిపరిశీలకసంఘం సిఫార్సులు

హైదరాబాదు, జూన్ 27 :

స్వంతసాగునిమిత్తము స్వాధీనము చేసుకున్న భూమిని భూస్వామి స్వాధీనము చేసుకున్నతరువాత సంవత్సరములో స్వయంగా సాగుచేయకపోయినా లేక స్వంతసాగు ప్రారంభించి ఆ సంవత్సరాల వ్యవధిలో సంవత్సరానికి పగ్గకుండా స్వంతసాగును విరమించినా ఆ భూమిని కౌలుదారుకు తిరిగి ఇచ్చివేయాలని కౌలుదారీబిల్లుపై సమష్టిపరిశీలక సంఘంవారు సిఫార్సుచేశారు.

రెవిన్యూమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు సమిష్టి పరిశీలకసంఘం నివేదిక లను శాసనసభకు అందజేశారు.

కౌలుదారు భూమిని తగిన కారణము లేకుండా సంవత్సరముపాటు సాగు చేయకపోయినా లేక కౌలుదారు స్వయంగా సాగుచేయకపోయినా లేక ఇంకొకనికి కౌలుకు ఇచ్చినా కౌలును రద్దుచేయవచ్చునని అయితే సైన్యములోకి వెళ్లి కౌలుదారునకు ఇది వర్తించదనీ సమిష్టి పరిశీలకసంఘం మరొక సిఫార్సు చేశారు.

స్వంతసాగు నిమిత్తము స్వాధీనము చేసుకున్న భూమిని భూస్వామి విక్రయించినప్పుడు ఆ భూమిని కొన్న ఆసామి మిగిలిన కాలంలో స్వయంగా సాగుచేయాలని కూడా సిఫార్సు చేశారు.

మత, ధర్మ, విద్యాసంస్థలను, సహకార సేద్య సంఘాలకు చెందిన లేదా కౌలుకు తీసుకున్న భూములను, భూమితక్కువగా స్వాంకులతో సహా ఇతర సహకారసంస్థల భూములను బిల్లు నుండి మినహాయించాలని కూడా సమిష్టి పరిశీలక సంఘంవారు సిఫార్సుచేశారు.

తెలంగాణాలో జనామోదం రద్దు

రెవిన్యూమంత్రిచే బిల్లు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27: రెవిన్యూమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ (సవరణ) బిల్లును ప్రతిపాదించారు.

రెవిన్యూ రికవరీ చట్టము క్రింద అధికారము చెలాయించే ఏ ఉద్యోగి అయినా తీసుకున్న చర్యలపై ప్రభుత్వానికి, లేదా రెవిన్యూ బోర్డుకు అప్పీలు స్వీకరించే అధికారము ఈ బిల్లుద్వారా లభిస్తున్నది.

సదరు రెవిన్యూ అధికారానికి లోబడి లభించే ఉద్యోగులు తీసుకున్న చర్యలను నిలుపుచేసే అధికారముమీగూడా ఈ బిల్లు ద్వారా ప్రభుత్వము లేదా రెవిన్యూబోర్డు స్వీకరిస్తున్నది.

తెలంగాణ ప్రాంతములో జనామోదాన్ని కూడా రెవిన్యూమంత్రి మరొకబిల్లును ప్రతిపాదించారు. సదస్యులకు చెందిన ఈనాములు ఇనాములకు రైతుధారీపట్టాలు మంజూరుచేయాలని బిల్లులో నిర్దేశించబడింది. వారికోసము వ్యక్తులకుఇచ్చిన ఈనాముల విషయంలో వారికి చేయవలసిన సంస్థలకు అటువంటి ఈనాములకు రైతుధారీపట్టాలు ఇస్తారు. అయితే సేవ చేయవలసినవారికి ఆ భూములలో జీవనతిపాక్కు ఉంటుంది. వంశపారంపర్యవుండే ఈ పాక్కును ఇతరులకు సేవచేయవలసినవారు దత్తముచేసుకునేటానికి వీలులేదు.

కౌలుదార్లు అదీనములో వున్న ఈనాం భూముల విషయంలో ఈ బిల్లు ఆమోదించిన వెంటనే తరువాత అరువెలలోగా స్వంతసాగు నిమిత్తం స్వాధీనము చేసుకోవచ్చును.

మాజీజాగీర్లు, అల్లాంటి తదితర గ్రామాలకు వలెనే ఈనాలలోని హిందూనాయక భూములపై సర్వాధికారాలు ఈ బిల్లుద్వారా ప్రభుత్వానికి ఇవ్వబడినాయి. అటువంటి భూములకు రైతుధారీపట్టాలు మంజూరు చేయరు.

మహారాష్ట్ర గవర్నరుగా మండలాయ్

న్యూఢిల్లీ, జూన్ 28: ఈసారి మహారాష్ట్ర గవర్నరుగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. ఆర్. మండలాయ్ పేరు విశేషంగా వినబడుతున్నది.

బొంబాయి రేవులో కంట్రాక్టు కూలి రద్దు

మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన: కార్మిక నాయకుల సహకారం

బొంబాయి, జూన్ 27 : ఇనుపటి రేవులో దిగుమతి అయ్యే ఆహార ధాన్యాలను నౌకలనుంచి దింపడంలో అనుసరిస్తూవచ్చిన కంట్రాక్టు కూలీ పద్ధతి రద్దువరచినట్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

ఇకనుంచి ఈపని కేంద్ర ఆహారశాఖయే నిర్వర్తిస్తుందని తెలిపారు. మజూరీ కార్మికులకూడా ప్రోత్సాహపేతన పథకం వర్తిస్తుందని, ఇంతవరకు డాక్ కార్మికులకే ఇది వర్తించేదని వెల్లడించారు.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నిర్ణయాల ఫలితంగా ఆహార ధాన్యాలు త్వరగా నౌకలనుంచి దింపడం జరగవచ్చునని ఆశిస్తున్నామన్నారు. ఇంకా ఇలా చెప్పారు:

"నౌకలనుంచి సరుకు దింపడంలో పూర్తి సహకారమిస్తామని కార్మికసంఘాల ప్రతినిధులు హామీనిచ్చారు. ఇందువల్ల రోజుకు 10 వేల టన్నులు దింపవచ్చు. మొత్తం 14 నౌకలు 2 లక్షల టన్నులతో త్వరలో రానున్నాయి. (ప్రస్తుతం రేవులో 15వేల టన్నులు నిలవవున్నవి. గతవేలలో మజూరీలు పని బహు నెమ్మదిగా చేయడంవలనే ఇలా నిలిచిపోయిందని తెలిసింది. కాని కార్మికనాయకులు కంట్రాక్టర్లదే లోపమని. అనుకున్నదానిలో సగంవంతు లక్ష్యాలు మాత్రమే నమ్మలుచేశారని ఆరోపించారు."

"ఇప్పుడు కంట్రాక్టుపద్ధతి రద్దు అవుతున్నది. అయితే ఆహారశాఖ పూర్తిగా దీనిని నిర్వహించటానికి ఇంకా కొద్దికాలం పట్టవచ్చు. నౌకలు రెండువైపుల ఆహారధాన్యాలను దింపడం జరుగుతుంది. చిన్నపడవల సహాయం కూడా తీసుకుంటారు. దూరంగా నిలిచివున్న నౌకలనుంచి సరుకు తెచ్చేందుకు రైలుగ్లను వాడతారు."

"గోధుమ మందలాల వ్యవస్థ గతమార్చినుంచే అమలులోకి వచ్చింది. మధ్యలో దానిని రద్దుచేయడం కష్టం. అయినా దాని జయాపజయాలను కేంద్రం (శద్ధగా గమనిస్తుంది. అవసరమయిన చర్య తీసుకుంటుంది. మిగులు రాష్ట్రాలనుంచి గోధుమను మహారాష్ట్రకు నష్టాలు చేయడానికి నేను అంగీకరించాను. దిగుమతి కోటాలోకూడా కొంతతగ్గించవచ్చు."

"ఆహార ధాన్యాలు పర్వకుల చేతులలో వున్నందున వాటిధరలు ఇంకా పెరగవచ్చునన్న భయమూనంతో రాష్ట్రాన్ని స్థాయిలో వ్యాపారం రద్దుచేశాం. మహారాష్ట్రకు ఆవసరమయితే కేంద్ర నిల్వలనుంచి కొంత ఇస్తాం."

పశ్చిమ బెంగాల్‌కు ఈ ఏడాదికి అదనంగా బియ్యపు నిల్వలు సమకూర్చేటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు కలకత్తాలో విలేఖరులకు తెల్పారు. మార్కెట్ స్వేచ్ఛగా వున్నప్పుడు గరిష్ఠ ధరలు నిర్ణయించినా, ఆ పథకం జయప్రదం మవుతుందనే ఆశిస్తున్నామన్నారు.

అపోధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం చేసుకుని చిల్లర వర్తకులకు, వాడకందారులకు, పప్పు యిచేసేవరకు మార్కెట్‌లో అయోమయస్థితి తప్పదని 15 గురుకమ్యూనిస్టు నాయకులు నేడు కలకత్తాలో ఒక ప్రకటన చేశారు. ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలు సరుకు దాచివేతదారులకు అనుకూలంగా వున్నవని విమర్శించారు.

భారత గస్తీ దళంపై తిరిగి కాల్పులు

పూంచ్‌నద్ద పాక్ చర్య : సమితి పర్యవేక్షకులకు ఫిర్యాదు

న్యూఢిల్లీ, జూన్ 27: జూన్ 24 రాత్రి, 25 తెల్లవారుఝామున పూంచ్, మేండర్ నాడేరా ప్రాంతాల్లోని భారతగస్తీ దళాలపై పాకిస్తానీ సైన్యాలు తిరిగి కాల్పులు ప్రారంభించాయి.

ఈ అన్నిచోట్ల భారత సైన్యాలు, యీ కాల్పులను స్పీకోటాయిట్టు. ఈ కాల్పులకు ఏ ప్రాంతంలోగాని ఎవరూ మరణించినట్లు వార్తలు రాలేదు. పాకిస్తాన్, యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించినట్లు సమితి పర్యవేక్షకులను ఫిర్యాదుచేయటం జరిగింది.

వెల్లూరు, జూన్ 27 : పీఠం నిర్మాత శ్రీ వేళ్ళకూరు గోపాలకృష్ణ స్వర్ణోత్సవం 22 వ పీఠ ఇక్కడ హెడ్‌క్వార్టర్స్ అన్నత్రిలో 'రోటరీ క్లబ్ బ్యాంకు'కు రక్తదానం చేశారు. (స్వ. పి.)

ఏ రకమైన కాగితపు
రిస్టువాచీలు, గుండీలు, స్విచ్చులు మొదలగు వాటికి
India Button Company
Bara Bazar, Calcutta-7.



మెరుగైన త్రాయియుక్తము... అందమైన స్టైలు
విల్సన్ 21 జెమ్స్
ఇప్పుడు తీరిన అందంతో లభ్యము

త్రికోణరంగం

లాల్, ముఖర్జీలపై జర్మనుల విజయం

దక్షిణాఫ్రికనుల బహిష్కరణ

వింబుల్డన్, జూన్ 28: నిన్న ఇక్కడ వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల డబుల్స్ మూడవ రౌండ్ మ్యాచీలో శ్రీ ప్రేమ్‌జిత్ లాల్, జయదీప్ ముఖర్జీలను జర్మనీ దేవిస్ కప్ జటగాళ్లు విల్హెల్మ్ బంగెర్ట్, క్రిస్టియన్ కుంజేలు 6-4, 9-7, 13-11 మ్యాచీలతో ఓడించారు.

నిన్ననే మరొక మూడవ రవుండ్ మ్యాచీలో వరేష్‌కుమార్ (భారత్), జిరి వోర్‌స్కీలను ఆస్ట్రేలియను అగ్ర ఆటగాళ్లు రాయ్ ఎమర్సన్, కెన్ ఫ్లెచర్‌లు 6-3, 6-3, 6-2 మ్యాచీలతో వోడించారు

కాగా జంటల పోటీలో రెండవ రవుండ్‌లో నరేష్‌కుమార్, పాటిస్ రాబర్ట్స్ (ఇంగ్లండు) బరిష్ జంట అయిన డెరిక్ అర్డ్రిస్, గెరాల్డ్ హెచ్ పావులిబాస్‌లను 6-2, 6-1 సెట్లతో గెలుపొందారు.

దక్షిణాఫ్రికా వారి బహిష్కరణ

చెకోస్లొవాకియాంటు తెరెజమారిస్కీ, పీరాసుకోవాలు దక్షిణ ఫ్రికాజంటతో ఆడ నిరాకరించి 'స్కాచ్' చేసుకొన్నారు. ఇంతకు ముందు ఒక రష్యన్, ఒక హంగరియన్ దక్షిణాఫ్రికనుతో ఆడేందుకు నిరాకరించారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విభజన విధానానికి నిరసనగా పై చర్య తీసుకొన్నారు.

సంటానా ఓటమి

నిన్ననే జరిగిన మ్యాచీలలో కొన్ని ముఖ్య స్కోరువాటి ఫలితాలివి:

సింగిల్స్ మ్యాచీలు: వాల్టర్ రవుండ్—స్టోలే (ఆస్ట్రేలియన్): కలాజెర్ పాల్ (గ్రీసు) 6-2, 6-3, 6-0.

సి. జాంకే (జర్మనీ): ఎన్. సంటానా (స్పెయిన్ 6-3, 7-5, 6-8, 6-4.

ఒనూనా (మెక్సికో) అరిల్లా (స్పెయిన్) 6-4, 6-4, 10-12, 6-3.

బంగెర్ట్ (జర్మనీ): ఉలిచ్ (జర్మనీ) 3-6, 6-2, 6-3, 6-4.

పశ్చిమ జర్మనీకి సత్యనారాయణ

ఎథెటిక్ టీమ్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 27: జులై మూడవ వారం నుంచీ మూడువారాలపాటు భారత ఎథెటిక్ జట్టు ఒకటి పశ్చిమజర్మనీలో పర్యటించనున్నది.

12 మంది పురుషులు, ఇద్దరు స్త్రీలు భారతజట్టు వుండగలరు.

లాంగ్‌జంప్ పోటీలో పాల్గొనదలచిన నిజాం దాద వెంకట సత్యనారాయణ (ప్రస్తుతం బీహార్) ఎన్నికైనారు.

నెహ్రూ స్మారక చిహ్నంగా "తీన్ మూర్తి భవనం"

ప్రభుత్వ నిర్ణయం: ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 27: "తీన్ మూర్తి భవనాన్ని" స్వర్గీయ నెహ్రూ స్మారక చిహ్నంగా చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నట్టు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ప్రకటించారు.

పండిత నెహ్రూ "తీన్ మూర్తి భవనం" లోనే ఉండి, 16 సంవత్సరాలపాటు దేశ భవితవ్యాన్ని తీర్చి దిద్దారు.

నెహ్రూ పేరు నిరస్థాయిగా నిలిపేట్టు చేయడానికి నిర్మాణాత్మక పారదర్శ సంఘం తరఫున శ్రీ శాస్త్రి ఈ ప్రకటన చేశారు.

నెహ్రూ తమకు ఏవైనా లేఖలు వ్రాసి ఉన్నా, లేక తనవద్ద ఏవైనా ప్రత్యేక ఫోటోగ్రాఫులు ఉన్నా, వాటిని తీన్‌మూర్తి భవనంలో ఉన్న శ్రీమతి ఇందిరాగాంధీకి వంపవలసిందిగా ఆయన దేశప్రజలకు, విదేశాలవారికి విజ్ఞప్తి చేశారు.

"చాలామంది వద్ద అలాంటి స్మారక చిహ్నాలు ఉంటాయి. పండిట్‌జీ విభవ లను సూచించే గాథలను తెచ్చినవారు కూడా ఉండవచ్చు. స్మారకచిహ్నాన్ని సంస్థాపనం చేసి, దానికి తీసివేకల తెచ్చిపెట్టే దానిని దేనినైనా సంతోషంగా స్వీకరించటం జరుగుతుంది.

సి. కె. గోవిందన్ నాయర్ మృతి

పార్లమెంట్ సభ్యుడు: మాజీ కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు

కాలికట్, జూన్ 28: పార్లమెంటు సభ్యుడు మాజీ కేరళ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ రాత్రి 10.20 నిముషాలకు యిక్కడి వైద్యకళాశాల ఆస్పత్రిలో మరణించారు. గుండెపోటుమూలంగా ఆయన అస్పత్రిలో ప్రవేశించారు.

పరిషత్‌కు ఎన్నికలు

7 గురు కాంగ్రెసు, ఇద్దరు కమ్యూనిస్టు, ఒక స్వతంత్ర పార్టీ అభ్యర్థి గెలుపు

హైదరాబాదు, జూన్ 27: జిల్లా పరిషత్ ఎన్నికలలో ఆదిలాబాదు నియోజకవర్గము నుండి శాసన విధానసభ సభ్యులకు జరిగిన ఎన్నికలలో ఏడుగురు కాంగ్రెసు అభ్యర్థులు ఇరువురు కమ్యూనిస్టులు, ఒక స్వతంత్రపార్టీ అభ్యర్థి గెలవారు.

గెలిచిన కాంగ్రెసు అభ్యర్థులు: శ్రీయుతులు లక్ష్మీ కోటయ్య, గుడిపాడ అప్పాస్వామి, పి. వెంకటస్వామిరెడ్డి, కె. పి. వత్సారెడ్డి, మొదా సుబ్బయ్య, కీలం సిద్దారెడ్డి, ఎ. చిదంబరరెడ్డి.

కమ్యూనిస్టుపార్టీ వితరాదరుగ్గ అభ్యర్థి శ్రీ మక్దూం మొహియుద్దీన్, అతివాద వర్గం అభ్యర్థి శ్రీ నందూరి ప్రభాకరరావు గారలు కూడా ఎన్నికైనారు. స్వతంత్రపార్టీ తరఫున పోటీచేసిన శ్రీ పైడి వెంకటనారాయణ కూడా గెలవారు.

ఓడిపోయిన అభ్యర్థులు: శ్రీయుతులు భవానీ ప్రసాద్, నరసమోహన్, బి. రామకృష్ణారెడ్డి, శ్రీమతి శారదుల జానకమ్మ.

అగ్ని బాధితులకు తాటియాకులు

("ఆంధ్రపత్రిక" వరవిధి)

విజయవాడ, జూన్ 27: అగ్నిబాధితులయిన శీతన్నపేట, బాస్టిన్‌పేటలు, పెజ్జోన్ పేటలలోని 240 గృహాలు వారికి, మరియంతపురంలో 192 గృహాలువారికి ఇంతవరకు ఆమ కమిటీద్వారా తాటియాకులు ఉచితంగా పంచినట్లు పట్టణ అగ్నిబాధితుల సహాయ సంఘాధ్యక్షులు శ్రీ జి.ఎస్. రావు తెలిపారు. కృష్ణాజిల్లాలో ప్రభుత్వంవారిచే నెదురువాములు పంచిన ఇళ్ళన్నందరికీకూడ తాటియాకులు పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

మద్రాసు వార్తలు

నెహ్రూస్మారక నిధి

మద్రాస్, జూన్ 27: జాతీయ సమైక్యత పుణ్యస్థలంకుగా జవహర్‌లాల్ నెహ్రూస్మారక నిధికి జమిచేసేందుకు సర్కస్ట్రల్ అమ్యూజ్‌మెంట్, శ్రీ యం. జి. రామచంద్రన్ తన 25 వేల రూపాయలు నిధికు ప్రకటించారు.

కార్పరేషన్ పథకం

మద్రాస్, జూన్ 27: కార్పరేషన్ కార్యాలయాలు, కార్పరేషన్‌కు చెందిన సంస్థలకు కావలసిన సబ్బులు, నీరాలు, దుకు లలంటి వస్తువులను ఎయిడెడ్ పరిశ్రమల కేంద్ర సంస్థనుండి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు వలన కార్పరేషన్ అధికారులు తీరుబడిగాక, కొంతమందికి పనికూడా లభించగలదని కమిషనర్ సూచించారు.

కేంద్రపరిపాలనకి, కవుపిల్‌కు ఒక వివరణ పత్రము సమర్పిస్తూ కమిషనర్ ఉక్కు, కొయ్య సామానులు తయారుచేసే కార్పరేషన్ కార్యాలా నిర్వహణను రద్దుచేశారు. కొత్తగా నిర్మాణం చేయదలచిన పారిశ్రామిక కేంద్రానికి రిక్రెడ్డు సహకారశాల ఉద్యోగిని నేనేలగుగా నియమించ దలచారు,

ప్రదర్శనకు సన్నాహాలు

మద్రాస్, జూన్ 28: ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు, అనధ్యాపక సిబ్బంది జీతాలను అగ్రిమంటేసుకు అనుమతిగా జులై 11 వ తేదీన సేలీగార్ పార్కునుండి లిక్ ఫూట్‌వరకు మౌనముగా ఊరేగింపు జరపాలని మద్రాస్ ఉపాధ్యాయ సమితి విజ్ఞప్తిచేయుచున్నది.

ముఖ్యమంత్రి ఆరోగ్యం

మద్రాస్, జూన్ 27: అస్వస్థతతో చికిత్సపొందుతున్న ముఖ్యమంత్రి కోలుకుంటున్నారు. ఇంకా పదిరోజులు ఆస్పత్రిలో వుండవలసివుంటుందని అంటున్నారు.

రాష్ట్రానికు ఆహారం సరఫరా: కేంద్రం హామీ

మద్రాస్, జూన్ 27. కొత్త పంటలు వచ్చేవరకు ఆహారధాన్యాల సరఫరాకు కొరత వుండదని వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు. ముఖ్యమంత్రి కుమారస్వామి మరణానికు బదులై శ్రీ వెంకట్రామన్ నేడు తిరిగి వచ్చారు. గతము పదిమ్మిదిగోర మూ ఆహారధాన్యము ను ఉదారముగా విడుదల చేయడానికి పి. ఎల్. 480 కింద అమెరికా నుండి కోరుతు, పశ్చిమ నుండి కొయ్యం దిగుమతి చేయడానికి కేంద్రం నిర్ణయించినట్టు శ్రీ వెంకట్రామన్ చెప్పారు. రాష్ట్రాల అవసరాలు తీర్చబడగలవన్నారు. దీర్ఘకాలవ్యవసాయిక విషయంలో కేంద్ర ఆహారమంత్రి ప్రతిపాదన పై మద్రాసులో చర్చజరిగినట్లు ఆయన తెలియజేశారు.

ప్రతిరాష్ట్రానికి ఒక ఆహారధాన్య వ్యాపార సంస్థ, పుచ్చలాని ఒకరాష్ట్రానికి ప్రతిపాదించిందని, మద్రాస్ లాభపూర్వక ప్రాంతీయ కార్పరేషన్ నడపాలని సూచించినట్లు శ్రీ వెంకట్రామన్ చెప్పారు. గంటకు 3 టన్నులు ధాన్యము మరపట్టే ఆధునికమైన ఒకటి తంజావూరులో ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

అరెస్టు

మద్రాస్, జూన్ 27: విజయవాడలో విరాళాలు పోగుచేసిన మరుసటి రోజు సభ్యులు శ్రీ బి. కృష్ణన్ (కడలూరు), శ్రీ ఎస్. సోమసుందరమును నగరపోలీసులు సి. ఆర్. పి. సి. 151 కింద అరెస్టుచేశారు. రిక్షా బస్సు చార్జీలను పెంచివేసినందుకు అసంతృప్తిగా లా కాలేజీవద్దగల సిటీ బస్సులను రద్దుచేశారు. అరెస్టు అయినవారిని సెంట్రల్ జైలులో రిమాండులో వుంచారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జూన్ 30

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (బుధవారంనుండి రిలే) 7-10 సంగీతం భక్తి పాటలు 7-30 మంగళవారం: భజన్ 7-45 రామనందరి 8-15 విజయవాడ వార్తలు. మ. 12-30 పాఠశాల కార్యక్రమము 1-00 (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి 2-00 వి వార్తలు.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 మంగళాపోతాదారు: భజన్ 6-30 నగరవాణి 7-15 కన్నడ భోజనాలు 7-30 జానపద గేయాలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 పిల్లల కోసంపాటలు 8-30 వి. నరసమతి: వీణ 9-15 ఉ. వా. 9-30 కవితా 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(265.5 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా॥ 6-00 నుండి రా. 9-30 వరకు

(39.42 మీటర్లు)

మ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరకు 2-00 వి. నరసమతి: వీణ.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-30 ఎ వరకు 9-30 ఎ వరకు 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 బుభోదయం 6-45 భక్తిరంజని 7-20 చతురంగం 7-30 అలీ అక్బర్‌ఖాన్: సరోద్ 8-15 ప్రాంజలి 8-30 ఎస్. గోపాలరావు.

మ॥ 12-30 (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 పనితావాటి 1-30 గానమధ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 ఎస్. గోపాలరావు 8-30 ఉజయకుశలోపరి 8-45 వాద్యసంగీతం 9-30 (హైదరాబాద్‌నుండినుండి రిలే) 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 తుది స్పాదర్‌గల్ 7-30 ఇళైవాణం 7-45 వార్తావాహిని (తమిళం) 8-00 మధురగీతం.

మ॥ 1-00 మాదర్ విషి. స్త్రీలకు 1-30 గానమంజరి 1-50 గీతమంజరి.

సా॥ 5-30 కౌమ్ కెమ్ గంగాధరన్ 6-05 ప్రాంతీయ కేయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 చిత్రగానం 7-45 ది. పరతి 9-00 సంగీతమాల 9-15 లలిత గీతం 9-30 (తిరుచినాపల్లి రిలే) 9-45 ప్రసం ల (తమిళం) 10-00 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6 45 ఎ వరకు 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరకు.

(211.3, 41.90 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 1-00 వి. వి. గానమధుర 1-40 గీత మంజరి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరకు 6-20 వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6-35 పెన్గో పై సంగీతరథ్ 7-15 గోటువాద్యం, వయోలిన్ 7-30 కథాకళి 7-45 తిరువిసరి 9-30 అసురభారతి 10-0 ఎ వరకు 10-35 ప్రసార సమాప్తి.

దక్షిణ రైల్వే

నెం. 14 మరియు 13 మద్రాసు—బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్‌లలో 1-7-1964 తేదీనుంచి అతర్వాత తెలియజేయబడువరకు క్రింద వివరింపబడిన అకామడేషన్ లభ్యమగును.

(1) నెం. 14 మద్రాసు-బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ — మద్రాసు సెంట్రల్ నుంచి: సోమవారములు, బుధవారములు మరియు శుక్రవారములు; మరియు నెం. 13 బొంబాయి-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ — బొంబాయినుంచి: ఆదివారములు, బుధవారములు మరియు శుక్రవారములు.

III వ తరగతి వనితతోపాటు స్లీపింగ్ వసతి (టూ టైర్ మరియు త్రీ టైర్) మరియు డైనింగ్‌కార్ సర్వీసులు కలిగించబడును.

(2) నెం. 14 మద్రాసు-బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ — మద్రాసు సెంట్రల్ నుండి: ఆదివారములు, మంగళవారములు, గురువారములు మరియు శనివారములు; మరియు నెం. 13 బొంబాయి—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ — బొంబాయి నుంచి: సోమవారములు, మంగళవారములు, గురువారములు మరియు శనివారములు.

III వ తరగతి వసతి మాత్రము కల్పించబడును.

మద్రాసు
24-6-1964

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

గృహదహనాలపై బహిరంగ విచారణ

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం కోరిక

హైదరాబాద్, జూన్ 27: విజయవాడలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాలు గూర్చి నిష్పక్షపాతమైన జుడీషియల్ విచారణ జరిపించాలని నేడు కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రవదేశ్ సమితి కార్యవర్గము ఒక ప్రకటనచేసింది. కార్యవర్గము ఈ అగ్నిప్రమాదాలలో పరస్పరము కొట్లాడుకొనేవారు మరణించినట్లు తమ గాఢ సమభూతిని కూడా వెల్లడించింది.

ఇళ్లు తగులబడినప్రాంతాలు కమ్యూనిస్టులను బలపరచే పేదప్రజలువుండే ప్రాంతాలనీ, నిరాధార జరుగకుండా పరోక్షంగా కమ్యూనిస్టులపై ఆరోపణలేశారు, ముఖ్యమంత్రి నిర్ణయానికిరావడము దురూహ్యంగా వుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ENGINEERING OPPORTUNITIES

1. A. M. I. E. (India) Examination:
2. Automobile Diploma Examination:
3. Draughtsman Course—Government Examination:
4. L.C.E; L.M.E. or L.E.E. Diploma Examination:

(a) మొదటి సంవత్సరం పరీక్షలకు విద్యార్థులు చేరుటానికు అర్హులు.
(b) ముందుగానే చదువుకున్నవారు విద్యార్థులకు క్రెడిట్ కలదు.

అప్రెంటిస్ షిప్, బస్సు మార్గాలు మరియు హాస్టలు సౌకర్యములు లభ్యము.

ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారమ్ కు రూ. 1 పంపుము "ది ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెంట్రల్ సెమినరీ స్కూల్ రోడ్ నం. 8" మాదిరి వ్రాయండి.

R. SIVARAMAKRISHNAN, B.E., A.M.I.E. (India)
Former Principal of C. N. T. Institute, Madras
PRINCIPAL.

ఫ్రెంచి ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు
1964-65

ఎగ్రికల్చర్, వెటర్నరీ సైన్సు, అర్కియాలజీ, మ్యూజియాలజీ, అర్బన్ టెక్చరు, అండ్ టౌన్ ప్లానింగు, ఆప్టయిడ్ సైంటిఫిక్ రిసెర్చు ప్రత్యేక సంబంధములో అప్లైడ్ ఫ్లూయిడ్ మెకానిక్స్ రిసెర్చు జియాలజీ, హైడ్రాలజీలు, ఇండస్ట్రియల్ ఫిజిక్సు అండ్ కెమిస్ట్రీ, ఫోటోగ్రామెట్రీ, అప్లైడ్ ఆప్టిక్సు, మెటలర్జీ, న్యూక్లియర్ స్టడీస్, పబ్లిక్ హెల్త్ అండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సర్వీసెస్, రేడియో, టెలివిజన్, సినిమా, స్టాటిస్టిక్స్ అండ్ జనరల్ ప్లానింగ్, ఫ్రెంచి భాషా బోధన, ఆర్కైవ్సు, విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విద్యా విషయములను నిర్వహించుటలు, మరియు బోధించుట, మేథమేటిక్సు మరియు ఎంటమాలజీలలో 1964-65 సం॥నందు ప్రత్యేక శిక్షణను ఫ్రెంచి ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు 10 తో పొందుటకు భారతీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: "ఇన్సట్రక్షన్ బుక్లెట్"లో వర్ణింపబడిన దాని ననుసరించి అభ్యర్థులు తాము దరఖాస్తులందు నిర్వహించుయుముందు కావలసిన కనీసార్హతలను కలిగియుండవలయును. ఈ "ఇన్సట్రక్షన్ బుక్లెట్"ను మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సెక్షన్ సి.ఎస్.—1 కర్జన్‌రోడ్ బేరక్ , బ్లాక్ ఎ, న్యూఢిల్లీ, వారికి స్వంత చిరునామా వ్రాయబడి, స్టాంపులు అంటింపబడిన 23 × 16 సెం.మీ. సైజు కవరును పంపి పొందవచ్చును.

విలువ: ఒక్కొక్క స్కాలర్‌షిప్పు విలువ — (i) నెలకు 1 కి 750 ఫ్రాంకులు (సుమారు 728 రూ.). మింటెనెన్సు అలౌన్సు, (ii) అవసరమైన పుస్తకములు కొనుటకు 200 ఫ్రాంకులు (సుమారు 194 రూ.) ఎలవెన్సు, (iii) యూనివర్సిటీలకు, లేబొరేటరీలకు కట్టవలసిన రిజిస్ట్రేషను ఫీజు, (iv) సైనల్ పిఎర్బ్యూను పెట్టవుచేయుటకు 30 ఫ్రాంకులు (29 రూ.) ఎలవెన్సు, (v) శిక్షణలో అవసరమైన యేడల ప్రాసులో ప్రయాణము చేయుటకు ఖర్చులు, (vi) పారిసునుండి ఇండియాకు తిరిగి వచ్చుటకు ప్యాసు. వెళ్లునప్పుడు ప్రయాణపు ఖర్చును అభ్యర్థి లేక అతడి ఉద్యోగాధికారులు లేక బాధ్యత వహించినవారినే భరించబడవలయును.

కాలము: ఒక్కొక్క స్కాలర్‌షిప్పుయొక్క కాలము 6 నెలలు ఉండును. పారిసులో శిక్షణా ప్రారంభమునకు ముందుగా అభ్యర్థులకు 3 నెలలు భాషా శిక్షణ ఏర్పాటుచేయబడ వచ్చును.

వయస్సు: అభ్యర్థులు 1964 సెప్టెంబరు 1 వ తేదీనాటికి 25 నుండి 45 సం॥ మధ్య వయస్సు కలిగియుండవలెను.

ఆఖరు తేదీ: నిర్ణీత పారములపై దరఖాస్తులు "మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 'ఎ' బ్లాకు, కర్జన్‌రోడ్ బారక్స్, న్యూఢిల్లీ,వారికి 1964 జూలై 22వ తేదీనగాని అంతకుముందుగా గాని చేరునట్లు పంపవలెను.

దరఖాస్తులయొక్క అడ్వాన్సు కాపీలు నిర్ణీతమైన దరఖాస్తు పారములో తగినట్లుగా పూర్తిచేయబడి, ఆఖరి తేదీలోగా దాఖలు చేయబడినవో తీసికొనబడును.

భారత ప్రభుత్వ విద్యామాత్యశాఖ

DA 64/138

కృష్ణా

మిఠాయిలు ఇచ్చి పిల్లలను సంతోషపెట్టండి

పరిశుభ్రమైన చెరకు గానుగ ఆడిన చక్కెరతో పరిపూర్ణమైన ఆరోగ్యసూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.

పిల్లలు గంతేస్తారు!
పెద్దలు ఆదరిస్తారు!!

ఉత్పత్తిదారులు:
ది కె. సి. పి. లిమిటెడ్
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

KCP

మీ పొలాలనుంచి ఎక్కువ ఫలసాయం పొందాలంటే

ఆల్వే కంపెనీ ఫాక్ట్‌వారిచే ఉత్పత్తి చేయబడుచున్న మేలురకపు సూపర్‌ఫాస్ఫేట్ మీ కిదివరకే పరిచితమైనది. దీన్ని మీ పైర్లకు వాడి ఉత్తమ ఫలితం పొందండి. మీ సమీపంలోవున్న డీలరునుంచి మీకు కావలసిన సరుకును పొందండి.

FACT ...foremost name in fertilizers!

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కూర్ లిమిటెడ్,

రిజిస్టర్డు ఆఫీసు: ఎలూరు, ఉద్యోగమండల్ పోస్టు, కేరళ స్టేట్

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదారులు:
ది మైసూర్ ఫెర్టిలైజర్ కంపెనీ, విజయవాడ.

CRITERION-FT-359 TE

నొప్పులకు, జలుబులకు
ఒకే ఒక సారిడన్ 'రోష్' చాలును!



నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము కలిగించును. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు మరియు జలుబులకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తియైన మోతాదు. పిల్లలకు ½ నుండి ¼ బిళ్ల వరకు చాలును.

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

ఒక్క సారిడన్ బిళ్ల చాలును.
ఒక్క బిళ్ల ధర 13 నయా పైసలు

IWTVT-1545



ఆంధ్ర నటనా కౌశల్యానికి ప్రతిబింబమైన

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

మరియు వారి సతీమణి గార్లు

విజయవంతముగా విదేశపర్యటన పూర్తి గావించి వచ్చేసిన సందర్భములో

మా అభినందనలు!

★

శ్రీ వెల్లిదండ్ల హనుమంతరాయ
గ్రంథాలయ పాలకవర్గం,
విజయవాడ.

నిర్ణీత ధరలకు మించి అమ్మితే కఠినచర్యలు

ఆహారధాన్యాల అక్రమవ్యాపార నిరోధం: కేంద్ర ఆహారమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 27: ప్రతి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి సంబంధించి బియ్యానికీ, గోధుమలకు కూడా చిల్లరవర్తకుల స్థాయిలోనూ, టోకువర్తకుల స్థాయిలోనూ గరిష్ఠధరలు నిర్ణయం కావచ్చు.

కేంద్రఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ సమాప్తమైన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ సంగతి సూచించినట్లు తెలుస్తోంది.

వివిధ రాష్ట్రాలలో బియ్యానికీ, గోధుమలకు గరిష్ఠ ధరలు నిర్ణయించే నిమిత్తం వెంటనే శాస్త్రీయమైన పరిశీలన ప్రారంభించాలని సమావేశం నిశ్చయించింది.

ఆహార ధాన్యాలను నిర్ణయించబడిన గరిష్ఠ ధరలకు మించి అమ్మేవారిపై "సత్వర క్షిణ్యంగా" నడుము తీసుకోవాలని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు తెలుస్తోంది.

"నాకు సంబంధించినంతవరకూ, బ్లాక్ మార్కెటింగ్‌ను, అక్రమ నిల్వలను నిరోధించడానికి నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకోవడానికు నేను సంసిద్ధంగా ఉన్నాను" అని శ్రీ సుబ్రహ్మణ్యం విషదం చేశారు.

"ముఖ్యమంత్రులు కృతనిశ్చయులై ఉండి, మనం నిజంగా అగు చర్యలు తీసుకొనలిస్తే, వ్యాపారస్తులు సక్రమంగా ప్రవర్తించవలసినటులో నడకట్టి పడితీరాలి" అని కూడా ఆయన చెప్పారు.

సమాజ శ్రేయస్సుకు వ్యతిరేకంగా అక్రమ లాభాలు సంపాదించడానికి ప్రయత్నించే బ్లాక్ మార్కెటీర్లను, అక్రమ నిల్వలు చేసేవారిని పట్టుకొనటం కేంద్ర; రాష్ట్ర ప్రభుత్వాలకు అసాధ్యమైన విషయమేమీ కాదని శ్రీ సుబ్రహ్మణ్యం, సమావేశంలో అన్నట్లు తెలియవచ్చింది. దేశద్రోహి ఎంత గొప్పవాడైనా, ధనికుడైనా, పలుకుబడి కలవాడైనా సరే వెంటనే శిక్షింపబడవలసినదనీ.

అహారధాన్యాలను కొనగోలు చేయుటంతటి దీర్ఘకాలిక విధానాలు ప్రభుత్వం నడ్పేటంటి కాలంలోగా చేపట్టాలని అహారమంత్రి తెప్పించినట్లు తెలిసింది. ఈ విధానాలు వరుసగా ఇవ్వబడ్డ అనేక సమావేశాలు పరిశీలనలో ఉన్నాయి. పరిశీలన అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటారు.

"వర్తకులారా, ఆహారశాఖ పరిపాలన బాధ్యతలు నేను మీకు, దేశానికి బాధ్యత వహిస్తాను." అని శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశంలో ప్రకటించారు.

భువనేశ్వర్ కాంగ్రెసు ఆమోదించిన సామ్యవాదం-ప్రజాస్వామ్యం తీర్మానంపై ఢేబర్ సంఘం సమర్పించిన నివేదిక వంగతి ప్రస్తావించి ఆహారమంత్రి ఈ ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

ఈ నివేదికను తయారుచేయటంలో తమ పాత్రకూడా కొంత ఉన్నందువల్ల (ఢేబర్ సంఘంలో ఆయనకూడా ఒకసభ్యుడు) అదర్శ ప్రదుడుగా వ్యవహరింపబడుచున్న శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. "బాధ్యత స్వీకరించడం నిందగా ఇతరులను కోరేముందు నేను ఈ ప్రకటన చేస్తున్నాను. అది ఎవరో చదివి వినిపిస్తే బాధ తగలేదు. నివేదికలో తీయబడిన మూడవగా ముఖ్యమంత్రులు పాటింపగలరని నేను నమ్మినప్పుడు." అని ఆయన స్పష్టంచేశారు.

ఆహారధాన్యాల నిల్వలలో ఒక ప్రధానమైన భాగం కేంద్రప్రభుత్వంతో వ్యాపారం చేసేవారు. దీని మరొకపరి అనుసరించి చూడాలని తాము కోరుతున్నట్లు ముఖ్యమంత్రులు ప్రధానమంత్రికి తమ విన్నపం చేశారు. కాగా, ప్రదేశ్‌నుంచి మహారాష్ట్ర, గుజరాత్‌లకు ఆహారధాన్యాల ఎగుమతి నిషేధాన్ని పాత పద్ధతులను కొనసాగించాలని సమావేశం నిశ్చయించినట్లు తెలుస్తోంది.

ఈ మూడు రాష్ట్రాలు ఆ ప్రధాన్యాన్ని విజయవంతంగా అమలు చేయగలవని తాము ఆశిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వంకూడా ఆవధకం అమలును జాగ్రత్తగా గమనించి చూడగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు కొద్దిపాటి పరిమాణాలలో దేశీయ గోధుమలు లభించేందుకు ప్రయత్నించ వలసిందని ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మపుత్ర వరదల్లో 164 గ్రామాల మునక

అస్సాంలో పంటలకు విపరీతంగా నష్టం

గౌహతి, జూన్ 27: గత కొద్దిరోజులుగా బ్రహ్మపుత్ర, దాని ఉపనదులకు సంభవించిన వరదలకు అస్సాంలోని ఉత్తర కామరూప్, దిబ్రుఘర్, జోర్హాత్, గోలాఘాట్ సబ్‌డివిజన్లలో కనీసం 164 గ్రామాలు మునిగిఉంటాయని యిక్కడికి అందినవార్తలనుబట్టి తెలియవచ్చింది.

ఈ వరదలమూలంగా అనేకవేలమంది వివరీతమైన కష్టనష్టాలకు గురి అయినారనీ, జనము, పశు బాగా దెబ్బతిన్నాయనీ యీ వార్తలు పేర్కొన్నాయి.

వరదలకు చాలాగ్రామాల్లో తంతి తపాల సదుపాయాలు భగ్నంకావటంవల్ల ఖచ్చితంగా ఏంతనష్టం సంభవించింది యిప్పుడే చెప్పటం సాధ్యంకాదని అధికారులు సూచిస్తున్నారు.

గౌహతిపట్ట యింకా చాలాప్రదేశాల్లో బ్రహ్మపుత్రనది మట్టం, వరదమట్టమైన 160 అడుగులు దాటి మూడడుగులు ప్రాంది. ఈ ఋతువులో బ్రహ్మపుత్రకు యింతటి వరదలు రావటం యిదే ప్రథమం.

వరదమట్టం, ఉత్తర కామరూప్‌లో ప్రమాదసూచిపైన 2—3 అడుగులు జోర్హాత్ సమీపంలో గోమతిఘాట్‌వద్ద 280.30 అడుగులు నమోదు అయింది. ఇది గత నత్సరం వచ్చిన గరిష్ఠమట్టంతో దీటుగా ఉంది.

దిబ్రూఘర్ సబ్ డివిజన్ పడమటిప్రాంతాన అనేకగ్రామాలు యీ వరదలకు బాగా దెబ్బతిన్నట్లు అక్కడినుంచి వచ్చిన వార్తలు వెల్లడించాయి. ప్రవాహమధ్యలో చిక్కుకుపోయిన గ్రామస్థులను సురక్షితప్రాంతాలకు చేరవేయటానికి అనేక నాటువడవలను వంపవలసివచ్చింది.

సాదియా, ఢేమాజి, నాలక్ వంటి ప్రాంతాల్లో 115 చదరపుమైళ్ళ ప్రదేశం వరదజలాల్లో మునిగిఉన్నదనీ, 800 కుటుంబాలు ప్రమాదస్థితిలో చిక్కుకున్నాయనీ అధికారవర్గాలు వెల్లడించాయి.

మీరు డబ్బు ఖర్చుపెట్టడము కంటె...

డబ్బు ఆదాచేయడము ఎంతో అవసరము!

వరలు హెచ్చుగానున్న యీ రోజుల్లో మీరు ఎలాగో అలాగ అదా చేయడము తప్పని సరి. కనుక ప్రతి నెల జీతము వచ్చే రోజున తప్పకుండా కొంత డబ్బును బ్యాంకులో వేస్తే అది అవసరమునకు అక్కుపడుతుంది. దానితో మీకు లావిలో ఆర్థిక రక్షణ కూడ ఏర్పడుతుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క వివిధ పొదుపు పథకాలలో మీకు ఒకటి తప్పకుండా వీలుగా ఉంటుంది. నేడే మీ స్థానిక బ్రాంచిని సంప్రదించండి.

* సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్: 3% వడ్డీ
* టైమర్స్ సింగిల్ సేవింగ్స్ అకౌంట్: 14 ఏళ్ల టైమిచ్చి ఎల్లప్పుడు దీనిని వాడుతుంటే వాడే నిర్వహించగలరు.
* రికరింగ్ డెపాజిట్ అకౌంట్: నెలనెలా రు. 10 లేక దాని యొక్క గుణిత సంఖ్యను 46, 86 లేక 120 నెలల కాలమునకు నిలవ చేయండి. సంవత్సరమునకు 4½% చక్ర వడ్డీ.
* ఫిక్సెడ్ డెపాజిట్ అకౌంట్: 1 సంవత్సరం నుండి 5 ఏళ్ల వరకు ఉంచవచ్చును. సంవత్సరమునకు 5% వరకు వడ్డీ. ఎప్పటికీ 2 సార్లు వడ్డీ చెల్లించబడును.
* కేష్ సర్టిఫికేట్స్: 8 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 88.25 లకు, 5 ఏళ్ల రు. 100 సర్టిఫికేటును రు. 79.25 లకు కొనగలరు.

మెరుగు చేసే అన్ని సౌకర్యములను గురించిన వివరములుగల 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ (స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్: బరోడా

తూర్పు, ఆగ్నేయ రైల్వేలు

రిజర్వుచేయబడిన బెర్తులు, సీట్లు యితరులకు మార్చుట అపరాధము

12-5-1964 నుండి అమలులోనికి వచ్చిన క్రొత్తచట్టము ననుసరించి సీటు లేక బెర్తులకు చేయబడిన రిజర్వేషను టిక్కెట్టు, రిటర్ను టిక్కెట్టు లేక సీజన్ టిక్కెట్టు యితరులకు ఎంతమాత్రముగా మార్చరాదు. వాటిని ఎవరితురక్కి జారీచేయబడినవో వారే ఉపయోగించవలయును.

రైల్వే సిబ్బంది లేక అధికారము పొందిన రైల్వే ఏజంట్లు తప్ప యితరులు టిక్కెట్లను అమ్మినను, అమ్మప్రయత్నించినను లేక రిటర్ను టిక్కెట్టు అర్ధభాగమును లేక భాగములను లేక బెర్తు లేక సీటులకొరకై చేయబడిన రిజర్వేషను టిక్కెట్లను పొందుటకు ప్రయత్నించినను రైల్వేవారికే చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును. అట్టి వ్యక్తులు మూడు నెలలకు మించకుండునట్లు ఖైదును లేక రు.250/-వరకు గల అపరాధమును లేక రెంటినీ పొందు శిక్షింపబడుదురు. ఇదికాక అతను టిక్కెట్టుకై చెల్లించిన రుసుమును అతను అమ్మినను లేక అమ్మచూపినను రద్దుచేయబడును.

ఒక వ్యక్తి రైల్వే సిబ్బంది లేక అధికారము పొందిన రైల్వేఏజెంటుదగ్గర కాక యితరులవద్ద టిక్కెట్లను కొన్నయెడల అట్టివారుకూడ మూడునెలలకు మించకుండునట్లు ఖైదుకు లేక రు. 250/-వరకు అపరాధమును లేక రెండును చేర్చి శిక్షింపబడుదురు. ఏ వ్యక్తియైనను అట్టి టిక్కెట్టుతో ప్రయాణము చేసినను లేక ప్రయాణము చేయు సంకల్పించినను అట్టివారు టిక్కెట్టు లేక ప్రయాణము చేసినట్లు భావింపబడి, వారిపై నిబంధనల ప్రకారము కఠినచర్యలు తీసుకొనబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే || చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే

బ్రహ్మపుత్ర వరదల్లో 164 గ్రామాల మునక

అస్సాంలో పంటలకు విపరీతంగా నష్టం

గౌహతి, జూన్ 27: గత కొద్దిరోజులుగా బ్రహ్మపుత్ర, దాని ఉపనదులకు సంభవించిన వరదలకు అస్సాంలోని ఉత్తర కామరూప్, దిబ్రుఘర్, జోర్హాత్, గోలాఘాట్ సబ్‌డివిజన్లలో కనీసం 164 గ్రామాలు మునిగిఉంటాయని యిక్కడికి అందినవార్తలనుబట్టి తెలియవచ్చింది.

ఈ వరదలమూలంగా అనేకవేలమంది వివరీతమైన కష్టనష్టాలకు గురి అయినారనీ, జనము, పశు బాగా దెబ్బతిన్నాయనీ యీ వార్తలు పేర్కొన్నాయి.

వరదలకు చాలాగ్రామాల్లో తంతి తపాల సదుపాయాలు భగ్నంకావటంవల్ల ఖచ్చితంగా ఏంతనష్టం సంభవించింది యిప్పుడే చెప్పటం సాధ్యంకాదని అధికారులు సూచిస్తున్నారు.

గౌహతిపట్ట యింకా చాలాప్రదేశాల్లో బ్రహ్మపుత్రనది మట్టం, వరదమట్టమైన 160 అడుగులు దాటి మూడడుగులు ప్రాంది. ఈ ఋతువులో బ్రహ్మపుత్రకు యింతటి వరదలు రావటం యిదే ప్రథమం.

వరదమట్టం, ఉత్తర కామరూప్‌లో ప్రమాదసూచిపైన 2—3 అడుగులు జోర్హాత్ సమీపంలో గోమతిఘాట్‌వద్ద 280.30 అడుగులు నమోదు అయింది. ఇది గత నత్సరం వచ్చిన గరిష్ఠమట్టంతో దీటుగా ఉంది.

దిబ్రూఘర్ సబ్ డివిజన్ పడమటిప్రాంతాన అనేకగ్రామాలు యీ వరదలకు బాగా దెబ్బతిన్నట్లు అక్కడినుంచి వచ్చిన వార్తలు వెల్లడించాయి. ప్రవాహమధ్యలో చిక్కుకుపోయిన గ్రామస్థులను సురక్షితప్రాంతాలకు చేరవేయటానికి అనేక నాటువడవలను వంపవలసివచ్చింది.

సాదియా, ఢేమాజి, నాలక్ వంటి ప్రాంతాల్లో 115 చదరపుమైళ్ళ ప్రదేశం వరదజలాల్లో మునిగిఉన్నదనీ, 800 కుటుంబాలు ప్రమాదస్థితిలో చిక్కుకున్నాయనీ అధికారవర్గాలు వెల్లడించాయి.

బిన్నీ - జాతీయ జీవితంలో

అప్పుడైన శిల్పాలు చీర, బ్లౌజ్, షిఫాన్, పెద్దవి శిల్పాలు తిరుగవేసే కర్టెన్లు మరియు సాఫ్ట్ శిల్పాలు



పెడిగ్రీ. ఉత్సాహవంతులైన కార్యానిక్తులకు మాటింగ్

ఫ్లబర్ డైమండ్—భారవంతులకి పొట్టిక

ప్రమాణాలు అభిలిషిస్తాడు బిన్నీ వారి "పెరిలిన్" నూలు మాటింగ్



సహోదరీలో ఆనందంగా ఉంటాడు

దిట్టమైన అందమైన రంగుదిగని అమ్మాయిలు

బిన్‌టెక్స్ కొలోమాండెల్ పాదరక్షలుగా అందానికి

ప్రతి సమంత్సరమూ బిన్నీ సంస్థలు ఈ క్రింది 55 కోట్ల మీటర్లకు పైబడిన బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతాయి:	
నూలు వస్త్రములు	సుపెయిర్, గ్రాండెల్లా, ఆస్ట్రా, రబిన్ డైమండ్, కొరోనిన్, మెకొలిన్, న్యూరెల్లా, విస్కా మరియు హాలీడే
నూలు నూడలుగుడు	కాన్సల్, గాబర్డిన్ డ్రిల్, WB 275 X, మీడియమ్, ప్రైమ్, బాటీ అమ్మాయిలు మరియు టొరెస్టా
పడకలు వంగపు బట్ట మరియు నూలింగు	పిడుస్టా, పాంథా, ఆర్టిలిన్, పిలెట్రిటీ మరియు పెడిగ్రీ
టర్కిష్(డ్రిప్‌డ్రై) బట్టలు	సిపైర్ మరియు సహారి
టవల్/నూలు	కాబ్బూర్ మరియు లంగోలా
"పెరిలిన్"/నూలు	మాటింగ్, S 8160
"పెరిలిన్"/టవల్	వాస్తవి మాటింగ్
అప్పుడైన శిల్పాలు	జాక్టెట్, షిఫాన్, పెద్దవి శిల్పాలు, సాఫ్ శిల్పాలు మరియు తిరుగవేసే కర్టెన్లు శిల్పాలు చీరలు, పట్టింగులు, నూలింగులు, రోపకులు మరియు అంగవస్త్రములు
ఇండ్లో ఉపయోగ పడు బట్ట	దుప్పట్లు, పెర్సియన్ రగ్స్, హాక్కీలాక్ టవలింగ్ మరియు పట్టిముట్టులు
పాదరక్షలు తయారుచేయుటకు బట్టలు	తోలుపై చేయబడిన, కాన్వాస్ మరియు రంగు డ్రిల్లులు, నెయ్యార్ మరియు ఇతర పట్టింగులు, కేన్ మెంట్ బట్ట, కేమిల్ కార్డ్, రెడ్‌కర్డ్ కార్డ్, న్యూలాంగ్ క్లాత్, H9 దుప్పట్లు మరియు కాన్వాస్
బిన్‌టెక్స్ కనేక బట్టలు	పట్టింగులు, మాటింగులు, చీరలు, లాంగీలు, బ్రష్ శిల్పాలు, అనాక్షర్ ప్రక్క దుప్పట్లు, పర్సిమింగ్ పాంట్రిక్స్‌ఇడ, బట్ట సుత్తులు, న్యూకిన్స్, కేన్ మెంట్ బట్ట, హ్యాటీ మరియు ఎన్నో ఇతర రకాలు



అనుమతింపబడి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కంట్రోలు ధరలకు కొనండి.

గమనికకు జాగ్రత్తగా ఉతకటం బట్టకు, రంగుకు రక్ష - బట్టలను ఉడకపెట్టవద్దు రెంటికి అపాయము.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
ది బెంగుబూరు వర్సెస్. కాటన్ & శిల్పి మిల్స్ కంపెనీ లి.,
బిన్నీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారి అంగసంస్థలు

బిన్నీ—బట్టలకు పెట్టినది పేరు

బిన్‌టెక్స్ చేనేత బట్టలు విశిష్టతకు బిన్నీ సాంప్రదాయాన్ని అనుసరించి ఉంటాయి

పకటన

వైజాగ్ జిల్లా (ఆంధ్ర ప్రదేశ్) లో ఆంధ్రపత్రిక, సచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు క్రొత్తగా శ్రీ పి. ఏ. బాలకిరణ్‌ను 1-5-1964 నుండి నియమించబడినారు.

మేనేజరు
ఆంధ్రపత్రిక.

ప్రకటన

ఆంధ్ర యూనివర్సిటీలో కాలేజీలు, వాల్తేరు

ఇంజనీరింగులో డిగ్రీ, గ్రాడ్యుయేట్ కోర్సులు, మరియు 3 సం॥ల డిప్లొమా కోర్సులకు ప్రవేశము కలదు :-

లోగడ వెలువడిన ప్రకటనయొక్క పరిధి సవరణగా, పై కోర్సులకు దరఖాస్తులను దాఖలుచేయుటకు ఆఖరుతేదీ 1964 జూలై 5 వ తేదీవరకు పొడిగించబడినదని తెలియజేయనైనది.

ప్రిన్సిపాల్.
ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు.

ఇంజనీరింగ్ డిప్లొమా నిర్వహణ

హైదరాబాద్, జూన్ 27: కర్నూలు, గుంటూరు, రాజమండ్రి, వరంగల్ నగరాలలో ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ (సివిల్ మెకానికల్, నిర్మాణం) బిల్లు ప్రతిపాదించారు. ఈ బిల్లు ద్వారా ప్రతిపాదించిన పాలకవర్గాలు పుంటుంది. ఒకవేళ నియమించకపోతే ఈ బిల్లు క్రింద ప్రభుత్వమే నిర్మించి నిర్వహించుకోవలసి వస్తుంది. ప్రతిపాదనలు ప్రతిపాదించినవారి నుండి రాబట్టే అవకాశము కల్పించబడింది.

జిల్లా పరిషత్, కర్నూలు

